APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 25-12-2024 | సంపుటి : 15 | సంచిక : 165 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సింగరాయకొండ గ్రామ పంచాయతీపై విచారణ 2లో



సెకనుకు రెండు బిర్యానీలు! 2లో



## హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుకు బిగ్ రిలీఫ్!

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్

2లో



## సర్వే ఓం నమశ్శివాయ?

- 'కాసు'లకు అనుకూలంగా ఏడి సర్వే ఉండబోతుందా?
- 'గతంలో ఉన్న ఏ.డి' చేసిన తప్పిదమే, నేటి గొడవలకు కారణం!
- సర్వే నంబర్ వారికి అనుకూలంగా వచ్చేలా ప్రయత్నిస్తున్న వ్యాపారి?

2లో



## మర్రి జనార్ధన్ రెడ్డికి పితృవియోగం

- మాజీ ఎమ్మెల్యేకు కేటీఆర్, హరీశ్ పరామర్శ
- జనార్ధన్ రెడ్డి పితృమూర్తికి నివాళులు

2లో

# పరారీలో పైళ్ల!

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అదృశ్యం?

- గుట్టలు మాయం చేసి వందల కొద్దీ ఎకరాల్లో రియల్ వెంచర్లు
- పదిపళ్ళుగా ఆడింది ఆట, పాడింది పాటగా సాగిన పైళ్ల ప్రస్థానం
- బంధువులైన బినామీ కాంట్రాక్టర్లతో కోట్లాది రూపాయల పనులు.
- మాజీ ఎమ్మెల్యేపై వరుస ఆరోపణల వెల్లువ
- విచారణకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్న కాంగ్రెస్ సర్కారు
- ఎటు పారిపోయారో కూడా అంతు పట్టడం లేదంటున్న పార్టీ శ్రేణులు
- భువనగిరిలో బీఆర్ఎస్ పరిస్థితి అగమ్యగోచరం
- పక్కచూపులు చూడ్డం మొదలెట్టిన పార్టీ క్యాడర్





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
పదేళ్లు ఎమ్మెల్యే గా దందాలు నడిపించి గుట్టలు మాయం చేసి వందల కొద్దీ ఎకరాల్లో రియల్ వెంచర్లు, బంధువు లైన తన బినామీ కాంట్రాక్టర్లతో వేల కోట్లరూపాయల పనులు ఇలా ఒకటికాదు,రెండు కాదు ఆ మాజీ ఎమ్మెల్యే పై వరుస ఆరోపణలు వెల్లువెత్తుతున్న పరిస్థితి నెలకొన్న నేపథ్యం.ఆ భారీ కుంభకోణాలకు సంబంధించి కాంగ్రెస్ సర్కారు విచారణకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తుండటంతో సదరు గులాబీ నేత భయంతో నియోజకవర్గానికి దూరమయ్యారని అంటున్నారు. కారుగుర్తుతో గెలిచి పదేళ్లు ఎమ్మెల్యే గా దందాలు నడిపించిన ఆయన ఇప్పుడు ఎటు పారిపోయారో కూడా అంతుపట్టడం లేదంటున్నారు.

**ఇంతకీ ఎవరా మాజీ ఎమ్మెల్యే?**
భువనగిరిలో బీఆర్ఎస్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత గులాబీ పార్టీని నడిపించే నాయకుడు కనపడకుండా పొయ్యాడు. ఎన్నికల్లో ఓటమి

మిగతా 2వ పేజీలో...

# దావోస్‌కు రేవంత్!

- ఖర్చు కింద రూ.12.30 కోట్లు
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు
- రాష్ట్రంలో ఐటీ, ఐటీఈఎస్, ఫార్మా పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం
- దావోస్ వేదికగా చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్విట్జర్లాండ్ పర్యటనకు వెళ్లనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి 2025 జనవరిలో స్విట్లర్జాండ్ లో పర్యటిస్తారు. దావోస్‌లో జనవరి 20 నుంచి 24 వరకు జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు -2025లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన సాగనుంది. ఈ ఏడాది జనవరిలో కూడా దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి దావోస్ వెళున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు కూడా విడుదల చేసింది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు రూ.12.30 కోట్లు కేటాయిస్తున్నట్టు గా ఉత్తర్వుల్లో పేర్కొంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం దావోస్ సదస్సుకు హాజరయ్యే పలువురు పెట్టుబడి దారులతో సమావేశమై రాష్ట్రంలో ఐటీ, ఐటీఈఎస్, తయారీ, ఫార్మా పరిశ్రమలను స్థాపించేందుకు తెలంగాణకు ఆహ్వానిస్తుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగేఅవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది. ఇక, ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనమిక్ ఫోరం) వార్షిక సదస్సుకు హాజరయ్యేందుకు భారతదేశం నుంచి పెద్ద ఎత్తున పారిశ్రామవేత్తలు తరలివెళ్లనున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరై తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించే విధంగా వ్యాపారవేత్తలతో చర్చలు జరపనున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు కూడా దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం -2025కు హాజరు కానున్నట్టుగా

మిగతా 2వ పేజీలో...

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్ - నీలగిరివార్త :**
కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ

మిగతా 2వ పేజీలో...

# ఏపీకి చిత్ర పరిశ్రమ?

- తెలుగు సినీ పరిశ్రమ తరలివెళ్లే ఛాన్స్?
- తెలుగు సినీరంగానికి దాదాపు75 ఏళ్ల చరిత్ర
- దేశమే కాదు, ప్రపంచం గర్వించదగ్గ సినిమాలను తీసిన టాలీవుడ్
- సినీపరిశ్రమ గత పదేళ్లూ బీఆర్ఎస్ తో కల్సి పనిచేసిన కక్ష సాధింపేమో?
- ఏపీలో సినీ పరిశ్రమ ప్రోత్సహానికి చంద్రబాబు, పవన్ ల ప్రభుత్వం సిద్ధం
- దీన్ని రేవంత్ రెడ్డి మనసులో పెట్టుకున్నారో? ఏమో?
- గద్దర్ పేరిట అవార్డులు ఇస్తామని ప్రకటిస్తే స్పందించని పరిశ్రమ








**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలుగు సినీ పరిశ్రమకు దాదాపు 75 ఏళ్ల చరిత్ర ఉంది. దేశమే కాదు. ప్రపంచం గర్వించదగ్గ సినిమాలను తీసిందిటాలీవుడ్ ఎన్టీఆర్, ఏఎన్ఆర్ కృష్ణ,కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ లాంటి ఎంతోమంది దిగ్గజ నటులు తెలుగు సినీ పరిశ్రమకు ఆయువు పట్టులా వ్యవహరించారు. మద్రాస్ నుంచి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా అక్కడే సినీ ఇండస్ట్రీ వేళ్లూనుకుపోయింది.ఐతే మద్రాస్ నుంచి హైదరాబాద్ రావాలన్న ప్రభుత్వాల పిలుపు మేరకు ఇండస్ట్రీ తరలివచ్చింది. ఇప్పుడు దేశంలోనే హైదరాబాద్ సినీ స్వర్గధామంగా పేరొందింది. పేరెన్నికగన్న సినిమా స్టూడియోలు ఇక్కడ ఏర్పడ్డాయి. ఎంతోమంది హీరోలు, నటులు ఇక్కడ కొలువుదీరారు. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ కు తరలిపోనుందనే వార్త హల్ చల్ చేస్తోంది.తెలంగాణలో అల్లు అర్జున్ అరెస్టు తర్వాత సినీ పరిశ్రమలో ఒకింత భయం ఆవహించింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కాస్త దూకుడు ప్రదర్శిస్తున్నారు. సినీ పరిశ్రమ గత పదేళ్లూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాసుకుపూసుకు తిరిగింది. దీన్ని రేవంత్ రెడ్డి మనసులో పెట్టుకున్నారో ఏమో? వాళ్లతో కాస్త కటువుగానే ప్రవర్తిస్తున్నారు. గద్దర్ పేరిట అవార్డులు ఇస్తామని రేవంత్ ప్రకటిస్తే ఇండస్ట్రీ నుంచి ఒక్కరు కూడా స్పందించలేదు. దీనిపై రేవంత్ బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత డ్రగ్స్‌ను

మిగతా 2వ పేజీలో...

# చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్



- గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచే లక్ష్యం
- వర్క్‌ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు అవకాశం
- గృహిణులుగా మిగిలి పోకుండా మహిళలకు ఉపాధి అవకాశాలు
- సమీక్షలో చంద్రబాబు నిర్ణయం

**అమరావతి - నీలగిరివార్త :**
గ్రామీణ, జిల్లా స్థాయిలో ఉత్పాదకత పెంచడం, వ్యాపార, ఉపాధి అవకాశాలు పెంచడం కోసం కొన్ని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందులో భాగంగా ఒకే చోట కలిసి పని చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. కో వర్కింగ్‌కు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. చదువుకున్న మహిళలు గృహిణులుగా మిగిలిపోకూడదని, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయి. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని.. వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే

మిగతా 2వ పేజీలో...



# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

**ఖమ్మం - నీలగిరివార్త :**
అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన

మిగతా 2వ పేజీలో...

# ముగిసిన అల్లు అర్జున్ విచారణ

- రెండున్నర గంటలపాటు ఎంక్వయిరీ
- 50కి పైగా ప్రశ్నలు సంధించిన పోలీసులు
- అల్లు అర్జున్ సమాధానాలు రికార్డు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. రెండు గంటన్నరలకు పైగా విచారణ

మిగతా 2వ పేజీలో...

# అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు
- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన

మిగతా 2వ పేజీలో...

# సర్వే ఓం నమశ్శివాయ?



- 'కాసు'లకు అనుకూలంగా ఏడి సర్వే ఉండబోతుందా?
- 'గతంలో ఉన్న ఏ.డి' చేసిన తప్పిదమే, నేటి గొడవలకు కారణం!
- సర్వే నంబర్ వారికి అనుకూలంగా వచ్చేలా ప్రయత్నిస్తున్న వ్యాపారి?

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**
కాసులకు అనుకూలంగా సర్వే రిపోర్ట్ వస్తే, వరంగల్ లోని ప్రముఖ న్యాయవాది ద్వారా, సదరు వ్యాపారి కోర్టుకు వెళ్లనున్నట్లు సమాచారం. రాజకీయ నాయకుల ప్రకటనలు పేపర్ వరకే పరిమితం కానున్నయా అనుమానం వ్యక్తం చేస్తున్న కార్మికులు. బిల్డింగ్ పర్మిషన్ కాన్సల్ చేయాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం అనుమానం కలిగిస్తుందని అంటున్నారు కార్మిక నేతలు. అజంజాహి కార్మిక భవన్ మిల్ స్థలం గూర్చి మంగళవారం ఏడి ఆధ్వర్యంలో, ఒక డి.ఐ ఇద్దరు మండల సర్వేయర్ల ఆధ్వర్యంలో సర్వే చేసిన రెవెన్యూ అధికారులు. కార్మికులకు న్యాయం చేస్తారా లేదా వేచి చూడాలి.




# మాజీఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి కేటీఆర్, హరీశ్ పరామర్శ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే,మాజీ మంత్రిహరీష్ రావుపరామర్శించారు. ఇటీవల మర్రి జనార్దన్ రెడ్డికి పితృవియోగం జరిగిన నేపథ్యంలో హరీష్ రావు, కేటీఆర్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శసి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ తదితరులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి స్వగ్రామం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్,హరీశ్ రావు తదితరులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మర్రి,పైన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాగా హరీష్ రావు, కేటీఆర్ రాక సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు.

# సెకనుకు రెండు బిర్యానీలు!

## 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగఢ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు



ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..
నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుకు బిగ్ రిలీఫ్!

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు లకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులుజారీచేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి



జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి (2025)వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ ??పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# కమలనాథులే ఆస్కార్ అవార్డ్ గ్రహీతలు?

## ఎంపీ వంశీకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
పెద్దపల్లి పార్లమెంటరీ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమాలలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గడ్డం కుటుంబ అభిమానులతో ఎంపీ వంశీకృష్ణ కలిసి వివిధ చోట్ల అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చిన పాలకులు రాజ్యాంగాన్ని రక్షించేందుకు ముందు వరసలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్లమెంట్ సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు రాజ్యాంగాన్ని అవమాణించిన తీరు యావత్ భారత దేశం మొత్తం చూసిందని అన్నారు. అంబేద్కర్ ఏడు దశాబ్దాల క్రితమే ముందు చూపు ఆలోచనతో రాజ్యాంగాన్ని రూపొందించి ఒక కవచం ఇచ్చాడని ఆ కవచం యావత్తు భారత ప్రజానీకానికి అంకితం చేసారని అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని సవరణ చేసి దళిత, బడుగు బలహీన వర్గాలను అణగదొక్కాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చూస్తుందని అన్నారు. షా మాట్లాడిన మాటలకు షా క్షమాపణ చెప్పాలని రాజీనామా చేయాలని డిమాండ్ చేసినట్లు అనంతరం పార్లమెంట్ మకర్ ధ్వర్ గుండ లోపలికి వెళ్లే అవకాశం ఉన్న లోనికి వెళ్లకుండా బీజేపీ ఎంపీలు తమను అడ్డుకున్నారని అన్నారు. ప్రత్యక్ష సాక్షిగా అక్కడే ఉన్న సమయంలో సుమారు ఎనిమిది మంది ఎంపీలతో పాటుగా రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీలు దుడ్డు కర్రలను చేత పట్టుకొని తమను అడ్డుకున్నారని అన్నారు. వాదోపవాదాలు తోపులాట జరిగిందని సెకన్ల వ్యవధిలో ఆదివాసీ ఎంపీ ప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్ పుత్ లు గాయపడినట్లు డాక్టర్ ఎంపీలు చేతులకు గ్లౌవెజ్ తోడుకొని విల్ చెర్లో ఆసుపత్రికి తరలించడం నిమిషాల వ్యవధిలోనే



జరిగింది. షా మాట్లాడిన మాటలకు షాను బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే కమలనాథులు కట్టుకథలు అల్లడం చూస్తే అసలైన ఆస్కార్ అవార్డ్ గ్రహీతలు బీజేపీ నేతలే అని అన్నారు. మణిపూర్ లో గత రెండు సంవత్సరాలుగా రెండు తెగల నడుమ అల్లరులు జరుగుతున్నాయిని అక్కడ మహిళలపైన అత్యాచారాలు సర్వసాధారణంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. అక్కడ మారణకాండ జరుగుతున్న ఎందుకు మోదీ, అమిత్ షాలు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. నేను సూటిగా అడుగుతున మహిళలపైనా ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్న ఆగడం లేదు కేంద్ర ప్రభుత్వం అటువైపు కన్నెత్తి చూడటం లేదు, దమ్ముంటే వీటిపైన స్పందించండి అని అన్నారు. అంబేద్కర్ ని మేము దేవుడు లాగా కొలుస్తాం అందులో వీళ్ళకి ఏంటి బాధ? మేము అందరం ఆయనని పూజిస్తాం గౌరవిస్తాం అని, షా తక్షణమే షా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని లేనియెడల దేశవ్యాప్తంగా తమ నిరసనలు వెల్లువెత్తాయి అని అన్నారు.

# పరారీలో పైళ్ల!

మొదటిపేజీ తరువాయి..
చవిచూసిన తర్వాత ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జాడ లేకపోవడంతో నియోజకవర్గ బీఆర్ ఎస్ కార్యకర్తలలో అయోమయం నెలకొంది. దీంతో పార్టీ క్యాడర్ పక్కచూపులు చూడ్డం మొదలెట్టిందని సమాచారం. గత పది ఏళ్లగా తాను ఆడింది ఆట, పాడిందే పాటగా సాగిన పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రస్థానం ఒక్క ఓటమితో కుదేలైంది. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నేతల అక్రమాలపైన ఫోకస్ పెట్టడంతో తాను చేసిన అక్రమాలు ఎక్కడ బయటపడతాయో? అన్న భయం శేఖర్‌రెడ్డినిపట్టుకొని వేధిస్తుం దంట.దాంతో ఏంచెయ్యాలో పాలుపోక ఆ మాజీ ఎమ్మెల్యే సైలెంట్‌గా సైడ్ అయిపోయా రని . పదేళ్లు ఎమ్మెల్యే గా పనిచేసిన నేత ముఖం చాటేయడంతో పార్టీని నడిపించే నాయకుడు లేక క్యాడర్ మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందని తెలుస్తోంది. ఇక అధికారంలో ఉన్నపుడు పైళ్ల శేఖర్‌రెడ్డి అండతో భువనగిరి నియోజకవర్గంలో పార్టీ నేతలు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి, అందినంత వెనకేసుకున్నారన్న ఆరోపణలు న్నాయి. గుట్టలను మింగేసి అక్రమ వెంచర్లు వేయడం, వందలాది ఎకరాలు ఖబ్జా ఆరోపణలు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై వినిపిస్తున్నాయి. ఇరిగేషన్ మైనింగ్ శాఖ అధికారుల్ని తన గుప్పిట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు తెర లేపారనే పిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వేసిన వెంచర్లు, జరిగిన రిజిస్ట్రేషన్లపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని చూస్తుండడంతో ఎక్కడ తన గుట్టు బయటపడుతుందన్న భయంతోనే పైళ్ల అడ్రస్ లేకుండా పోయారని ప్రచారం ఊపందుకొంది.

# ఏపీకి చిత్ర పరిశ్రమ?

మొదటిపేజీ తరువాయి..
కట్టడి చేసేందుకు టాలీవుడ్ కలిసి రావాలని కోరారు. దాన్ని కూడా కాస్త గట్టిగానే హెచ్చరించారు. అనంతరం హైడ్రాలోభాగంగా నాగార్జునకు చెందినఎన్-కన్వెన్షన్ ను కూల్చేశారు ఇప్పుడు అల్లు అర్జున్ ను అరెస్టు చేశారు. అల్లుఅర్జున్ ను అరెస్టు చేయాల్సింది కాదని రేవంత్ రెడ్డి కావాలనే అరెస్టు చేయించారని కొందరు అభిప్రాయ పడుతున్నారు. అయితే తాము చట్టప్రకారమే నడుచుకున్నామని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. పుష్ప 2 సినిమాకు టికెట్లు రేట్లు పెంచింది మేమేనని బెనిఫిట్ షోలకు అనుమతులిచ్చింది తామేనని గుర్తు చేస్తున్నారు. ఇండస్ట్రీ అడిగవన్నీ చేస్తున్నామని చెప్తున్నారు. అంతేకాక సినీ పరిశ్రమకు స్థలాలిచ్చి ప్రోత్సహించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేస్తున్నారు. ప్రత్యేకంగా ఎవరిపైన తమకు కక్షగట్టాల్సిన అవసరం లేదనేది కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తున్న మాట. వాస్తవానికి తెలుగు సినీ ప్రముఖుల కు కూడా హైదరాబాద్ ను వదిలి వెళ్లాలనే ఆలోచన ఏమాత్రం లేదు. హైదరాబాద్ లో ఉన్నన్ని సౌకర్యాలు ఏపీలో పొరపాటున కూడా లేవు. అక్కడ ఈ స్థాయిలో సినీ




పరిశ్రమ అభివృద్ధి జరుగుతుందని కూడా ఆశించలేం.ఒకే భాషకు సంబంధించి సినిమాలకు రెండు కేంద్రాలు ఉండాల్సిన అవసరం లేదు. ఏపీలో సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకుచంద్రబాబు, పవన్ ల ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే హైదరాబాద్ నుంచి తరలి వెళ్లాలనివాళ్లు కూడాకోరుకోట్లేదు ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టమైనా, నష్టమైనా హైదరాబాద్ వదిలి వెళ్లే పరిస్థితి సినీఇండస్ట్రీకి కూడా లేదని అనుకొంటున్నారు కాబట్టి టాలీవుడ్ హైదరాబాద్ నుంచి ఏపీకి తరలి పోతుందనేది వాస్తవ పరిస్థితులకు అణుగుణంగా లేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# సింగరాయకొండ గ్రామ పంచాయతీపై విచారణ

- ముగ్గురు సీనియర్ అధికారులతో విచారణ కమిటీ నియామకం
- వారం రోజుల్లో విచారణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- ఈ నెల 27న గ్రామ పంచాయితీ ప్రాంగణంలో విచారణ

**(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ),
బ్యూరో ఇంచార్జి - నీలగిరివార్త :**




గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు మంజూరు విడుదల చేస్తున్న నిధుల విని యో గంలో చోటు చేసుకున్న అక్రమాలు,అవినీతి నిగ్గు తేల్చేందుకు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా వివరణాత్మక విచారణకు ఆదేశించారు. సింగరా య కొండ మేజర్ గ్రామ పంచాయితీ కావడం తో కొండపి నియోజకవర్గంలో కూడలి గ్రామం కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంశలు పొంది ఉత్తమ గ్రామ పంచాయితీగా పలు అవార్డులు సాధిం చింది. అయితే కొంత కాలంగా ప్రస్తుత గ్రామ పంచాయితీ లో చోటు చేసుకున్న అక్రమాలు అవినీతి విచారణలు,కోర్టు కేసులలలో పతాక సాయికి చేరుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ స్వరాజ్యం,గ్రామ ప్రభుత్వాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధుల దుర్వినియోగం అవినీతి అక్రమాల పై మీడియా కథనాలు,ప్రజల ఫిర్యాదులు,జిల్లా కలెక్టర్, పంచాయితీ రాజ్ కమిషనర్ దృష్టికి వెళ్లాయి. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులలో జిల్లా కలెక్టర్ స్పందించి సింగరాయకొండ గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న ఫిర్యాదులు,ఆరోపణల నేపథ్యంలో ఒంగోలు డివిజనల్ పంచాయితీ అధికారి పద్మని నియమించారు. ఆమె విచారణ జరిపి విచారణ సమయంలో సిబ్బంది వద్ద ఉన్న సమాచారం,రికార్డు లను పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్ కి సమర్పించారు. దానితో కదిలిన తేనె తుట్టే ప్రళయం అగిపోయింది. ఆ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం ఇచ్చిన ఆదేశాలతో సమస్య జాతీలమయి అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నివేదిక పై తృప్తి చెందని ఫిర్యాదు దారులు తిరిగి విచారణ కోరారు. దానితో జిల్లా కలెక్టర్ తిరిగి కనిగిరి డివిజనల్ పంచాయితీ అధికారి శోభన్ బాబుని విచారణ అధికారి గా నియమించారు. యధావిధిగా ఆయన విచారణ చేపట్టారు. కనిగిరి డి ఎల్ పి వో నివేదిక మేరకు సిబ్బంది అవినీతి అక్రమాలను గుర్తించి ఇచ్చిన నివేదిక మేరకు కొంత కదలిక వచ్చి సిబ్బంది పై క్రమ శిక్షణ చర్యలు చేపట్టారు. దాన్ని తప్పు పట్టిన ఫిర్యాదుదారులు తిరిగి కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి తిరిగి విచారణ చేపట్టి నిజాలున్నిగ్గు తేల్చాలని కోరడంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజిలెన్స్ ని ప్రత్యేక విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజలకు డాక్టర్ మన్నె రవీంద్ర క్రిస్మస్ శుభాకాంక్షలు

**(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ), బ్యూరో ఇంచార్జి - నీలగిరివార్త :**



యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవ సోదర సోదరీమణులు పండుగలా ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని పశ్చిమ ప్రాంత నిరుపేద ప్రజల ప్రాణధాత,ఏపి టెక్నలజీ సర్వీసస్ రాష్ట్ర మాజీ చైర్మెన్ డాక్టర్ మన్నె రవీంద్ర తెలిపారు. శాంతి సౌభ్రాతృత్వం కరుణ క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని 'మన్నె రవీంద్ర' పేర్కొన్నారు. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు.

# ప్రజలకు ప్రముఖుల క్రిస్టమస్ శుభాకాంక్షలు

**(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ), బ్యూరో ఇంచార్జి - నీలగిరివార్త :**



క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ,తెలుగు రాష్ట్రల ప్రజలకు బిర్సాముండా జాతీయ అవార్డు గ్రహీత,పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ పులుగుజ్జు సురేష్,విశ్రాంత ఐఏఎస్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు దళాధిపతి జిఎస్ఆర్‌కె ఆర్ విజయ్ కుమార్ లు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చదువుకున్న మహిళలకు వర్క్‌ఫ్రమ్ హోమ్

మొదటిపేజీ తరువాయి..
ఆన్‌లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏమిటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

# దావోస్‌కు రేవంత్!

మొదటిపేజీ తరువాయి..
తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలు సమావేశం కానున్నట్టుగా వార్తలు వస్తున్నాయి.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

మొదటిపేజీ తరువాయి..
రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

మొదటిపేజీ తరువాయి..
దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# ముగిసిన అల్లు విచారణ

మొదటిపేజీ తరువాయి..
కొనసాగింది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై 50కిపైగా ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్తారని ప్రచారం జరిగింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు చర్చ జరిగింది. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం 25-12-2024
03



# కామారెడ్డి జిల్లాలో స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సుడిగాలి పర్యటన

శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుకనవుతా ... డాక్టర్.ప్రసన్న హరికృష్ణ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ కామారెడ్డి జిల్లా లో పర్యటించడం జరిగింది.పర్యటన లో భాగంగా వాకర్స్ ను, పాఠశాలలను, జూనియర్ కాలేజీ లను, డిగ్రీ కాలేజీ లను, బార్ అసోసియేషన్ ప్రతినిధులను, లైబ్రరీ లను సందర్శించి వందలాది పట్టబధ్రులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలియజేయడం జరిగింది.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19ఏళ్ల సర్వీస్ ను వదులుకొని ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని తెలియ జేయడం జరిగింది.శాసన మండలి లో నిరుద్యోగుల గొంతు కనవుతానని.. మార్చిలో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీ తో గెలిపించాలని మనవి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రసన్న హరికృష్ణ తో తుమ్మ రమేష్, విట్టల్ యాదవ్,సలాం, పరమేష్, ప్రవీణ్, శ్రీనివాస్, సుదర్శన్, మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలి




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 23:**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈనెల 26న జరిగే ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర సమితి సభ్యురాలు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి -ఏపూరి లతాదేవి కోరారు. కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం పోరాడుతున్న సిపిఐ శత జయంతి సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహిళా సమాఖ్య సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం పనిచేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చి స్వాతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన సిపిఐ స్వాతంత్ర అనంతరం అనేక హక్కులను సాధించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ ప్రజల జీవనగతిని మార్చిందని ఈ పోరాటంలో అనేక వేల మంది అమరులైన నైజాంను గద్దెదించేంత వరకు పోరాటం ఆగలేదన్నారు. మహిళలపై నిత్యం దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సంఘటిత మహిళా పోరాటాలు అవసరమన్నారు. మహిళలకు రక్షణగా ఉండే భారత కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పైలాను పరిశీలించిన సిపిఐ నాయకులు




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 23:**
భారత కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న పైలాన్ పనులను సిపిఐ నాయకులు మంగళవారం పరిశీలించారు. శత సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఈనెల 26న పైలాన్ ఆవిష్కరణ జరగనుంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి శత ఆవిర్భావ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. పరిశీలించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, హవేలీ ఏరియా కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ , మ్యాథ్స్ , ఫార్మర్స్ డే వేడుకలు



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24:**
నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు . పిల్లలు ఏంజెల్స్ వేషధారణతో ఆటల పాటలతో క్రీస్తు పుట్టుక గురించి వివరించారు . అలాగే గణిత ఎక్స్పో ఆకట్టుకునే మ్యాథ్స్ ప్రాజెక్టులు , గణిత నాటకాలు వేసి చూపరులను ఆకట్టుకునే విధంగా అంతర్జాతీయ రైతుల దినోత్సవం కూడా జరుపుకున్నారు . పిల్లలు రైతుల వేషధారణలో రైతుల కష్టాలు తెలిసేలా కొన్ని పనులలో పాల్గొన్నారు . ఇలాంటి ప్రీ క్రిస్మస్ , గణిత దినోత్సవం , రైతుల దినోత్సవం , పిల్లల్లో సాంఘిక మరియు ప్రతిభ నైపుణ్యాలను పెంచుతాయని ఏజీఎం యోగ రాంకి ముఖ్యఅతిథిగా వచ్చి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , ప్రిన్సిపల్ రేఖ , తల్లిదండ్రులు , ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం.

రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం.




**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24 :**
రెవెన్యూ చరిత్రలో భూ భారతి ఓ మైలురాయిగా కితాబు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , తదితరుల అండతోనే తాము విజయం సాధించామన్న గరికె ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె . గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మా నసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతి లో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు . మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు , పలువురు రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు . గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టింది అన్నారు . నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , రాష్ట్ర సీసీఎల్ఏ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ , తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ , తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్ పర్ట్ , డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చి రెడ్డి , కృషి ఫలితంగా మరియు డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు . ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జిసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు విఆర్వోలు అకాల మరణం చెందటం చింతించదగిన అంశంగా భావిస్తున్నామని వారు తెలిపారు . గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి గౌరవ రెవెన్యూ మినిస్టర్ గారికి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు . నేటి ఆప్షన్ లో గత సర్వీస్ యొక్క పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కలిగిస్తున్నది . తప్పకుండా నేటి ప్రభుత్వం వీఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి ని గౌరవ రెవిన్యూ శాఖ మాత్యు గారిని కోరారు . విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చీమల నాగేంద్రబాబు , బంక కృష్ణ , షేక్ జానీ మియా , వజ్జ రామారావు , చర్ల శ్రీనివాస్ , ధరావత్ భాస్కర్ , కిషోర్ , నెల్లూరు లవన్ కుమార్ , బంక భాస్కర్ , శ్రీ వాణి , మల్లీశ్వరి , వాంకుడోత్ వెంకన్న , వస్త్రం ధన్నూరి బాలరాజు , చిట్టి మల్ల నాగేశ్వరరావు , షేక్ నాగుల మీరా మరియు వందమంది పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు .

# ఆన్లైన్లో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం: అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
పెరుగుతున్న అవసరాలు అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆన్లైన్లోనే వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.
జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్ఓ కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ , సిటీ కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి




జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. డిజిటల్ విధానము మరియు వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయపాలన అనే అంశంపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ స్థాయిలలో నష్టపోయిన, మోసపోయిన వినియోగదారులు సంబంధిత ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఫిర్యాదులపై వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చు అన్నారు. వినియోదారుల రక్షణ చట్టంలో అనేక మార్పులు జరిగాయని, అయినప్పటికీ అవగాహన లేకపోవడంతో వినియోగదారులు నష్టపోతూనే ఉన్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వినియోగ విద్య పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాల్లో సదస్సులు పోటీలు నిర్వహిస్తామన్నారు.డీఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ విభాగంలో కన్స్యూమర్స్ సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు నాగెల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్,ఏం.సంపత్, లక్ష్మయ్య, వెంకన్న, విద్యుత్,రెవెన్యూ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరిగే జీపు జాతను జయప్రదం చేయండి

26న జీపు జాత ఖమ్మం రాక . సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ షేక్ నాగులుమీరా

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24**
ఆశా వర్కర్ల హక్కుల సాధనకై జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి. ఈనెల 26న జీపు జాత ఖమ్మం నగరానికి వస్తుందని సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ షేక్ నాగులమీరా పిలుపునిచ్చారు. ఈరోజు సిఐటియు వన్టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సెంటిమేరి స్కూల్లో జీపు జాత పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ పోస్టర్లను ఆశా వర్కర్ల తోటి కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ షేక్ నాగులమీరా మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయం లో సుమారు 100 రోజులు పాటు ఆశా వర్కర్లు తమ హక్కుల కోసం వేతనాలు పెంచాలని కోరుతూ కనీస వేతనాన్ని అమలు చేయాలని నిరాహార దీక్షలు చేశారు కానీ గత ప్రభుత్వం ఏ కోశానా పట్టించుకున్న పాపాన పోలేదు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఆ ప్రభుత్వం అధికారంలోకొస్తే వేతనాలు పెంచుతాము క్రమబద్ధీకరణ చేస్తాము అని చెప్పి చెప్పడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల జీతాలను పెంచుతాము క్రమబద్ధీకరిస్తాము అని ఇ ప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. కాని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను



అమలు చేయకపోగా ఆశా వర్కర్లకి అనేక రకాల పనులు అప్ప చెబుతూ ప్రభుత్వ పనులు చేయించుకుంటూ ఉన్నారు. కానీ వారి వేతనాలు పెంచడంలో అలసత్వం చూపిస్తూ ఉన్నారు. కావున ఆశా వర్కర్ల జీతాలు కనీస వేతనం 18000 ఇవ్వాలని క్రమబద్ధీకరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15వ తారీఖున హైదరాబాదులో ప్రారంభమైన జీపు జాత ఖమ్మం నగరానికి 26వ తారీఖున వస్తుంది కాబట్టి నగరంలో ఉన్న ఆశా వర్కర్ల మొత్తం కూడా ఈ జీపు జాత లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోస్టరు విడుదల చేసిన వారిలో సిఐటియు నాయకులు షేక్ హి మామ్, షేక్ ఖాసిం, ఆశా వర్కర్ల సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి రమణ, సిఐటియు నాయకులు నాగుల విజయ, ఆర్ శశిరేఖ, డి నిర్మల, వి సునీత, వసంత కుమారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన భూక్యా శోభన్ నాయక్



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24:**
కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతరత్న పైన చేసిన అవమానకర అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ బంజర ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో దేవ్ నాయక్ , లచ్చు నాయక్ , రాముల నాయక్ , కిషన్ నాయక్ , దేవేందర్ నాయక్ , కిషన్ నాయక్ తదితరులుపాల్గొన్నారు .

# బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి లోని జంతు ప్రదర్శనశాల భద్రకాళి బండ్ ప్రాంతాలలో బల్దియా కుడా కు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జూ పార్కులో పర్యటించిన నేపథ్యం లో వరద నివారణ ముప్పును ఎదుర్కోవడానికి అడ్వకేట్స్ కాలనీ నంది హిల్స్ కాలనీ తదితర ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు ప్రభావాన్ని నివారించడానికి జూ పార్కులో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించిన కమిషనర్ ఏర్పాటు కు జూ పార్క్ లో అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు.
అనంతరం భద్రకాళి బండ్ ప్రాంతం లో పర్యటించిన కమిషనర్ భద్రకాళి చెరువులో నీటిని తొలగించిన తరుణం లో డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టడానికి గల అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి తొలగింపు పూర్తయి



క్రమం లో మిగిలిపోయిన గుర్రపు డెక్క అవశేషాలను గమనించి వాటి ద్వారా ఆర్థిక లబ్ది చేకూరే విధం గా వాటి నుండి లభించే ఫైబర్ ను సేకరించేలా శిక్షణ ఇచ్చి ఎస్ హెచ్ జీ మహిళలను ప్రోత్సహించి ఉపాధి పొందేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, కుడా బల్దియా ఈ ఈ లు భీమ్ రావు, సంతోష్ బాబు, ఏ సి పి లు రజిత, ఏర్షాద్, ఏ ఈ మేనక, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోరిగ హరీష్ దహన సంస్కార కార్యక్రమం



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24**
తమ తల్లిదండ్రుల పోషణ నిమిత్తం వృత్తి రీత్యా బైక్ మెకానిక్ గా జీవనాన్ని కొనసాగిస్తున్న గోరీగా హరీష్ అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఆ కుటుంబ సభ్యులకు తీరని శోకసముద్రం! కన్నీటి పర్వంతమైన ఆ కుటుంబ సభ్యులను 48 వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు గారు ఓదార్చే ప్రయత్నం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ(10,000) పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి గోరిగే హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరిగే నాగులు, గుత్తి నవీన్, కాటం యాదయ్య, కునుపూరి మహేష్, డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడునిజాంపేట,రామయంపేట మండలాల్లోని గ్రామాలలో ఆర్థిక సహాయం కోసం పర్యటన

### యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 24:



మెదక్ నియోజకవర్గంలోని నిజాంపేట, రామాయంపేట మండలాల్లోని గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చేయూత ఆర్థిక సహాయం కోసం లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పర్యటిస్తు న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు బాధలు కలిగిన వారి విషయం నాకు తెలిస్తే వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి నాతోటి అయినంత మేరకు వారికి ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన అన్నారు.అలాగే నేడు ఉదయం 11:30 నిమిషాలకు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ నిజాంపేటకు విచ్చేస్తున్నారు. అక్కడి నుండి నిజాంపేట మండలంలో బండారి లక్ష్మి-నర్సింలు కూతురు సౌజన్య వివాహానికి హాజరై పుస్తె మట్టేలు అందజేస్తారు.అనంతరం జద్చర్ల తాండ రామావత్ చత్రు నందిగామ గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో గత కొన్ని రోజుల క్రితం కొడుకు చనిపోవడం జరిగింది.చత్రు కు త్రివ గాయాలతో కాలు చేతులు వెన్నుపూస విరిగి పోవడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. అక్కడినుండి నిజాంపేట్ మండలం నగరం తాండ కు చెందినటువంటి కేతావత్ గన్యా కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు.

## కేతకి సంగమేశ్వర స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి

### టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



నీలగిరి వార్త: డిసెంబర్ 24:

ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేయించిన ఉప్పల జహీరాబాద్ నియోజకవర్గంలో ఝరాసంగం లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆ కేతకి సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వారి సతీమణి ఉప్పల స్వప్న ,పెద్ద కుమారుడు సాయి కిరణ్ కోడలు శర్వరి ,చిన్న కుమారుడు సాయి తేజ పాల్గొన్నారు.

## గొల్లగూడెం బిజెపి పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక

### నాపై నమ్మకంతో నాకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేసి పనే మనకు పార్టీని బలోపేతం చేస్తాను : భావగోని మహేందర్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం

వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ బిజెపి పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా బావగోని మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బిజెపి పార్టీ నాయకులు గొల్లగూడ గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. గొల్లగూడెం బిజెపి పార్టీ బూతు కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భావగోని మహేందర్ మీడియా ముఖంగా మాట్లాడుతూ, నాపై నమ్మకంతో గొల్లగూడెం బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నవాబు పేట్ మండల ఇంచార్జ్ ఎస్ రామకృష్ణారెడ్డి, పి శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్ చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి ఎస్ జగన్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు బి గాలయ్య, ప్రసాద్ గౌడ్, చంద్రయ్య, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

### ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

### చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి ఆనంద్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి ఆనంద్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం చిన్న పిల్లల వైద్య నిపుణులు టి ఆనంద్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. నమ్మినవారికి ఏసుక్రీస్తు ఆశీ స్సులు మెండుగా ఉంటాయని అన్నారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే పండుగ అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు క్రిస్మస్ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన సిఎస్ఐ చర్చ్






నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 24:

మెదక్ పట్టణంలో క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన సిఎస్ఐ చర్చ్ ఆసియా ఖండంలో ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెత డ్రిల్ చర్చ్ విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా ముస్తాబయింది.శతాబ్ది ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం మౌలిక సదుపాయాల తో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా భారీ బందోబస్తు పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది. ఉదయం 4 గంటల సమయంలో మొదటి ప్రార్థనకు భక్తులు భారీగా తరలివస్తారు. మొదటి ప్రార్థన కార్యక్రమంలో బిషప్ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అందులో వేలాదిమంది భక్తులు ఆరాధనలో పాల్గొంటారు.ఏసుక్రీస్తు కీర్తనల పాటలతో మారం రోగుతుంది. ఆలయ ప్రాంగణంలో శ్యామ్యాలను ఏర్పాటు చేశారు. ఆరాధన అనంతరం భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేస్తారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలుపు కుంటారు. భక్తులు సిలువ వద్ద కొబ్బరికాయలు కొట్టి వారి మ్రొ క్కులను తీర్చుకుంటారు. ఆలయ ఆవరణలో భారీ ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటలకు భారతి సిమెంట్ ఆధ్వర్యంలో పాల వితరణ చేస్తారు. క్రిస్మస్ సందర్భంగా నాందేడ్ మహారాష్ట్ర,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అలాగే గత నెల క్రితం నుండి జీసస్ దీవెనల కోసం పాదయాత్ర చేసుకుంటూ చర్చికి వచ్చి ప్రార్థనలు చేస్తారు.ఆలయ ప్రాంగణంలో సర్కస్,కోలాటాలు,నృత్యాలు మహిళలు చేస్తారు. పటిష్టమైన భారీ బందోబస్తు తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పటిష్టమైన అన్ని ఏర్పాటు చేశారు. అలాగే డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తుంటారని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్టీసీ శాఖ ప్రత్యేకంగా వివిధ ప్రాంతాలకు బస్సులను వేశారు.శతాబ్ది ఉత్సవాల సందర్భంగా క్రిస్మస్ వేడుకలకు లక్షలాది మంది భక్తులు రానున్నట్లు ఇంటెలిజెన్స్ బృందాలు తెలుపుతున్నాయి.

## ఆటోనగర్‌లో నూతనంగా టూ వీలర్ వెహికిల్ వైస్ ఆఫ్ ఛాయిస్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

### ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 24:

మెదక్ పట్టణంలోని ఆటోనగర్ లో సాయి దత్త థియేటర్ కు ఎదురుగా నూతన వైస్ ఆఫ్ ఛాయిస్,సర్వీసింగ్ సెంటర్, నూతన వాహనాలు, అమ్మబడునని మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అప్సర్, ఇమ్దాద్ అలీ తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వాయిస్ ఆఫ్ ఛాయిస్ షో రూమ్ ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ వీలర్ వెహికిల్స్ తో పాటు వెహికిల్స్ లకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రి చాలా అమ్ముడుకోవాలని జ్యోతి ప్రజ్వలన చేస్తూ ఈ షాపు అభివృద్ధిలో ముందంజకు రావాలని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ షాప్ లో అన్ని రకాల టూ వీలర్ వెహికిల్స్ కు సంబంధించిన అన్ని రకాల సామాన్లను అతి తక్కువ ధరలకు ఇవ్వబడు నని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజొద్దిన్ మోల్సాబ్,మాజీ మున్సిపల్ చైర్మన్ సురేందర్ గౌడ్,పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్ మేకల రవి,ఎండి సూఫీ, తిరుపతి రెడ్డి, నాగిరెడ్డి,నందా రెడ్డి,మెదక్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అమిరుద్దీన్,జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి ముజామిన్, మెదక్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్ ఫసియుద్దిన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు న్యాయం చేకూర్చేలా అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం కలెక్టర్ రేట్ లోని పౌరసరపారాల అధికారి కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జరుపుకునే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ ప్రతి పౌరునికి వినియోగదారుల హక్కుల గురించి తెలియజేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారుల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా, వారికి న్యాయం చేకూర్చే దిశగా అధికారుల పని చేయాలని ఆయన తెలిపారు. వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం పై అవగాహన కల్పిస్తూనే వారి యొక్క ఉద్దేశాలను, సూచనలు, సలహాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఎస్సి డబ్ల్యూడిఓ మల్లేశం, తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి రియాజ్, చౌక ధరల దుకాణాల సంఘం జిల్లా అధ్యక్షుడు జూకా రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ వచనాలయంకు పునరంకితమై పని చేస్తాం: కొవ్వూరి జగన్, కాసుబ సంపత్





నీలగిరి వార్త :-

నిజాంబాద్ పట్టణంలో ప్రతిష్టాత్మకమైన బాపూజీ వచనాలయంలో నూతన ఎగ్జిక్యూటివ్ మెంబర్గా బాధ్యతలు చేపట్టిన కొవ్వూరి జగన్ , కసుభ సంపత్ మాట్లాడుతూ తమ గెలుపుకు కృషి చేసిన వారి నమ్మకాన్ని నిలబెట్టడానికి సర్వశక్తుల కృషి చేస్తామని వచనాలయం ఆధునీకరణలో తమ వంతు కృషి చేస్తామని మరొకసారి మీడియాకు తెలియజేయడం జరిగింది.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానపరిచిన. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే రాజీనామా చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ కు క్షమాపణ చెప్పే విధంగా చూడాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో అంబేద్కర్ లేని రాష్ట్రం లేదు దేశం లేదు. ఆయన తెచ్చిన జీవోలతోనే ప్రజలు ఉద్యోగాలు చేసుకుంటూ పార్టీలు పెట్టుకుని ప్రజాప్రతినిధులుగా ఎదిగి అవమానపరచడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వాక్యాలు చేయడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలు కీలకపాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి గురించి చులకనగా చేసి మాట్లాడడం అనేది చాలా బాధాకరమైన విషయమని నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు మోడీ అమిత్షాలను కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని దాని భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఈ విధంగా చులకనలు చేసి మాట్లాడం సరైన పద్ధతి కాదని విమర్శించారు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరసన కార్యక్రమాలు చాలా తక్కువ అని ఫోన్ పోను మీ పద్ధతిని మార్చుకోకపోతే చాలా తీవ్రంగా నిరసన సెగలు చేపట్టడం జరుగుతుందని నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## స్కూల్ బస్ ఎక్సెల్ మోటార్ సైకిల్,ఢీ ఒకరు మృతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, చిన్న గుడిపాడు గ్రామపంచాయతీ, భ్రమరాంబ,మల్లికార్జున చెంచు కాలనీ సమీపంలో స్కూల్ బస్, ఎక్సెల్ మోటార్ సైకిల్ ను డి కొట్టడంతో బొమ్మలాపురం గ్రామానికి చెందిన గుమ్మ. వెంకటేశ్వర్లు(55) అక్కడికక్కడే మృతి చెందాడు. గుమ్మ. వెంకటేశ్వర్లు తన పొలం నుండి ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన జొన్న సో ప్ప ను తీసుకొని వస్తుండగా రోడ్డు ఎక్కుతుండగా, అదేసమయంలో పెద్దదోర్నాల ప్రైవేట్ స్కూలుకు చెందిన స్కూల్ బస్సు ఢీ కొట్టడంతో గుమ్మ. వెంకటేశ్వర్లు అక్కడికి అక్కడే మృతి చెందారు. మృతుని భార్య, కుమారులు, బంధుమిత్రులు, విలపిస్తున్నారు. దోర్నాల పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుమ్మా. వెంకటేశ్వర్ల మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కేంద్ర క్యాబినెట్ నుండి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

### డీసీసీ అధ్యక్షులు డా" టి.రామ్మోహన్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వికారాబాద్ జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు స్థానిక వికారాబాద్ రైల్వే స్టేషన్ ముందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇటీవల పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశాయి ఈ సందర్భంగా అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ను అవమానించడం భారతదేశానికి మంచిది కాదని దేశ దశ దిశ నిర్మించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి ప్రభుత్వం అవమాననికి గురి చేస్తుందని ఇలాంటి చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకోవాలని మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు డా. రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలొ వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి. మంజుల రమేష్, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ . అర్ద. సుధాకర్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి,పరిగి మార్కెట్ చైర్మన్ పర్శురామ్ రెడ్డి, కుల్కచర్ల ఏఎంసి చైర్మన్ ఆంజనేయులు, రత్న రెడ్డి, అనంత రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కృష్ణ, శంకర్, సురేందర్ ముదిరాజ్, నర్సింగ్ నాయక్, కౌన్సిలర్ లు మురళి, వేణుగోపాల్ రెడ్డి, చందర్ నాయక్,ముక్తార్ షరీఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, మల్లేశం,రమేష్,హన్మంతు, రాజు, శ్రీనివాస్,కాలీద్, సన్నీ, విజయ్, నరేంద్ర, బుచ్చయ్య, రత్నం, ప్రభాకర్ రెడ్డి, సురేష్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కటకానిపల్లె, రామచంద్ర కోట గ్రామాలలో పోలం పిలుస్తుంది




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం,కటకానపల్లె, రామచంద్ర కోట, గ్రామాలలో వ్యవసాయ శాఖ మండల అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో సాగుచేసిన మినుము, మిరప పంటలను సందర్శించడం జరిగిందన్నారు. మిను ము పంట పూత దశలో ఉంది కాబట్టి నోవాల యరాన్. 1ఎం..ఎల్. మరియు13.0.45( పో టసి ఎం నైట్రేట్ )2 కే జి ఎస్. ఒక ఎకరానికి కలిపి పిచికారి చేయాలని,రైతులకు తెలియజే శామన్నారు.మరియు మిరప పంటలో ఎర్ర తెగులును గమనించడం జరిగిందన్నారు. ఈ తెగులు నివారణకు స్ఫీ నో షెడ్ %శీ%. 3 ఎం.ఎల్.లేదా ఫ్లూహేందమిడే %శీ%. 3 ఎంఎల్.లేదా క్లోర %శీ% రానీ లి ప్రొల్ %శీ%. 3.ఎం. ల్. ఒక లీటర్ నీటి కి కలిపి పిచికారి చేయాలని అన్నారు. మల్టీ కే ఎకరానికి ఒక కేజీ పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోరైతులకుఫార్మర్ చాట్ యాప్ పైన అవగాహన కల్పించి రైతులతో యాప్ నందు పంటలలోపురుగులు, తెగుళ్ల గురించి,ఎప్పటికప్పుడు పంటలపై అవగాహన కల్పించుకోవాలని, ఈ యాప్ ను ప్రభుత్వం వారు పొందుపరిచారని తెలియజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా రబ్బీ 2024 కాలంలో సాగు చేసిన పంటలకుఈ పంట నమోదు చేసుకోవాలని, మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకము31-12-2024 వరకు నమోదు చేసుకోవచ్చునిరైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ.డి. శ్వేత, ఏ పి సిఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ గిరిజన బాల బాలికలకు నూతన దుస్తులు పంపిణీ





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం,పను కుమడుగు చెంచు గిరిజన గ్రామంలో ( ఐ. ఎం.ఎస్.) ఇండియన్ మిషనరీ సొసైటీ ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ సింగారం. సె ల్విన్. రూతు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని, నూతన దుస్తులు. క్రిస్మస్ కానుకలు. మరియు పేస్టు, బ్రష్, సబ్బులు. లను మంగళవారము బహుకరించారు. ఈ కార్యక్రమంలోముఖ్య తిథిగా పాల్గొన్న పెద్ద దోర్నాల సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు షేక్. షేక్షావలి మాట్లాడుతూ నా చేతుల మీదుగా గిరిజన బాల బాలికలకు నూతన వస్త్రములను పంపిణీ చేశామన్నారు.ఇండియన్ మిషనరీ సొసైటీ వారు గిరిజన బాల బాలికలకు బహూకరించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరి యొక్క ముఖ్య అతిథి ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ సీ %శీ%గారం.సెల్విన్ మాట్లాడుతూ ఇండియన్ మిషనరీ సొసైటీ బహు పురాతనమైన సొసైటీ అనిఅన్నారు.1903 సంవత్సరము అసారియా స్థాపించారని భారతదేశం లోని అన్ని రాష్ట్రాలలో పేదలకు సహాయం చేయడము కోసం ఇండియన్ మిషనరీ సొసైటీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.పెద్ద దోర్నాలమండల ప్రజలందరికీ ఇండియన్ మిషనరీ సొసైటీ ప్రకాశం జిల్లా ఇన్చార్జి సింగారం.సేల్విన్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసేఫ్టీ డ్రైవర్ యూనియన్ సభ్యులు షేక్. మహబూబ్ బాషా,సర్దార్, దగ్గుల. శివ కృష్ణారెడ్డి, ఇండియన్ మిషనరీ సొసైటీ సిబ్బంది సింగారం సెల్విన్,రూతు, మేరీస్, దీక్షను బాబు,అనిత,గిరిజనులుతదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్

## ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు, క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్24.



క్రీస్తు పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తల కు, ప్రజలందరికీ, ముస్లిం మైనార్టీ అందరికీ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, తాటిపర్తి. చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలి పారు. కరుణ,ప్రేమ, క్షమ, సహనము, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితము ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశానికి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. తద్వారా, మాన వాళిని సత్య పదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. దుర్మార్గము నుంచి సన్మార్గానికి, అమానుష త్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి,దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధన లు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ లోని అన్ని మండలాల, గ్రామాలలో ఉన్న ప్రజలందరికీ, నాయకులకు, కార్యకర్తలకు, క్రైస్తవులందరికీ, ముస్లిం మైనార్టీ అందరికీ, క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు ఎమ్మెల్యే తాటిపర్తి. చంద్రశేఖర్ తెలియజేశారు.

# మానవ హక్కుల పోరాట సమితి సమావేశం

## పాల్గొన్న రాంచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

యాదవ హక్కుల పోరాట మోహన్ యాదవ్ సమితి జాతీయ అధ్యక్షులు మేక రాములు యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల హక్కుల గురించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సమావేశం జరిగింది ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బిసి ఐక్యవేదిక చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. యాదవ సమాజం మహాసభ పత్రిక ప్రకటనలు చేస్తూ సంఘాల నాయకులు వివిధ ఆర్గనై జేషన్లకు చెందిన యాదవ పెద్దలు ప్రెస్మీట్లో యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా ఆమోదించి ప్రకటన చేయడం జరిగింది మొదటగా మేకల రాములు తమ యొక్క సందేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యునిగా పది సంవత్సరాలపాటు ఏక ధాటిగా ప్రజల్లో ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా అన్నిటికి తెగించి కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రివర్గంలో చోటు కల్పించి బీసీలకు న్యాయం చేయాలని రాములు కోరడం జరిగింది ఒకవేళ మంత్రి పదవి ఇవ్వని పక్షములో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తాం అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి యాదవులకు పిలుపునిస్తూ లక్షకు పైగా యాదవులను సమీకరించి యాదవుల సత్తా తెలం గాణ రాష్ట్రంలో ఏముందో మేము నిరూపిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశమోహన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మరియు బీసీ సమాజానికి చాలా అన్యాయం జరి గింది దాన్ని పూడ్చుకోవటానికి మరియు కాంగ్రెస్ పార్టీ బలోపే తంగా ఉండి అధికారంతో తెలంగాణలో మనుగడ సాగించా లంటే బీసీలకు సముచిత న్యాయం చేయాలి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి ముఖ్యంగా యాదవ సమాజం గౌడ సమాజం మున్నూరు కాపు ముదిరాజ్ సమాజాలు ఎంత కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చాయి అందరికి తెలుసు అందుకని మేమెంతో మాకంత మీరు ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు న్యాయం చేయాలని అదేవిధంగా యాదవ సమాజం సుమారుగా 15%. మాజీ ఎంపీ ప్రముఖ యాదవ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ ని ఎట్టి పరిస్థితుల్లోనైనా మంత్రివర్గంలో చోటు కల్పించి యాదవ సమాజానికి న్యాయం చేయాలని కోరుచు న్నాము 10 సంవత్సరాల పాటు ఎంపీగా ఉండి సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పనిచేస్తూ తెలంగాణ సాధనలో అంజన్ కుమార్ ఏ రకంగా పనిచేశారో అందరికీ తెలుసు. పార్లమెంటులో తెలంగాణ గురించి ఎంత పోరాటం చేశారు తెలంగాణ సమాజానికి తెలుసు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు ముఖ్యంగా యాదవ సమాజానికి న్యాయం చేయాలని మేమెంతో మాకంత 15% ఉన్న యాదవులకు సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్ కార్పొరేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లలో చైర్మన్ పదవులు కూడా దక్కేట్టు చూడాలి. ముందుగా యా దవులకు సముచిత స్థానం కల్పించి యాదవులకు ఎం ఎల్సి రెండు స్థానాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది. 15% ఉన్న యాదవులకు 54 శాతం ఉన్న బీసీలకుఉ దామాషా ప్రకారం మంత్రి పదవులు దక్కలేదు మంత్రివర్గ విస్తరణలోనైన అంజన్ కుమార్ యాదవ్ చేసిన సేవలను యాదవ సమాజం గుర్తించి ఏకగ్రీవంగా సమావేశంలో ఆమో దించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జనాభాలో




సగం కంటే ఎక్కువ ఉన్న బీసీలకు సగం మంత్రి పదవులు ఇవ్వా ల్సింది కానీ దామాషా ప్రకారం మంత్రి పదవులు దక్కలేదు బీసీలకు అన్యాయమే జరిగింది సామాజిక న్యాయమే ప్రాతిపా దికన విద్య వైద్యం మరియు బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేదలం దరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్య తీసుకో వాలని సభాముఖంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యాదవ సమాజ అధ్యక్షులు రాములు యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంశీ మోహన్ యాదవ్, ఎల్లావుల చక్రధర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు మధు యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పాములేటి యాదవ్, మరమునిశ్రీశైలం యాదవ్, గొడిగే శ్రీనివాస్ యాదవ్, జి రవి యాదవ్, అశోక్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ పిడికిలి ఆర్కె కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, వీరేందర్ యాదవ్, బత్తుల శ్రీనివాస్ యాదవ్, యాదవ్ విజన్ న్యూస్ ఛానల్ శ్రీనివాస్ యాదవ్, ఆర్కే సాయన్న డీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మరియు పెద్దలు అభిమానులు ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది .

# మల్లికార్జున్ గౌడ్ 22వ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద పుష్పాంజలి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని : నల్ల గండ్ల మాజీ వార్డ్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలియ జేశారు.ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి వర్యులు మల్లికార్జున్ గౌడ్హో పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని, ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని, రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు అని, ఆయన సేవలు అమోఘం అని,ఆయన ఆరుసార్లు లోక్సభ సభ్యుడిగా పనిచేశాడు అని అన్నారు. మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు,హమెదక్ లోక్సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎన్నికయ్యాడు. రైల్వేలు, విద్య, సాంఘిక సంక్షేమం, సమాచార - ప్రసార, రక్షణశాఖలకు కేంద్ర మంత్రి, కేంద్ర రాష్ట్ర మంత్రి హోదాలో భారత కేంద్ర ప్రభు త్వంలో పనిచేశాడు అని తెలియచేసారు.
కేంద్ర మాజీ మంత్రి వర్యులు మల్లికార్జున్ గౌడ్ కుటుంబ



సభ్యులకు ,శ్రేయభిలాషులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని మల్లికార్జున్ గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను.అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగండ్ల మాజీ వార్డు మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి , ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాం డ్ చేస్తూ ఎఐ సిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గి లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తో ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి,అనంతరం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్. మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గురించి భారత జాతిని అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు చేశారు.భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర వహించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి గురించి చులకన చేసి మాట్లాడడం అనేది చాలా బాధా కరమైన విషయం... నరేంద్ర మోడీ అమిత్ షా ఇద్దరు తోడు దొంగలు, మోడీ అమిత్ షా కలిసి దేశ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారు.దానిలో భాగంగానే అంబేద్కర్కు ఈ విధంగా చులకన చేసి మాట్లాడుతున్నారు. ఈ నిరసన కార్యక్రమం కేవలం ప్రారంభం మాత్రమే ఇంక ముందు ముందు చాలా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.కలెక్టర్కు వినతిపత్రం అందించి దేశవ్యా ప్తంగా ఉన్న డిసిసిల ద్వారా వినతి పత్రాలను కలెక్టర్ల ద్వారా భారత రాష్ట్రపతికి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేస్తున్నామని అని ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ తెలిపారు.



# కార్మికుల సమ్మెకు జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవ తీర్మానం

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

## టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

నీలగిరి వార్త, హుజూర్ నగర్



రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచడంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహించటంతో కార్మికుల సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం తీర్మానం చేయడం జరిగిందని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు.

మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది.రైస్ మిల్లులు పూర్తిగా బంద్ 24 గంటలు బంద్ కార్యక్రమంలో శీతల రోషపతి పాల్గొని మాట్లాడుతూ రైస్ మిల్ డ్రైవర్లు ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి జరిగే అగ్రిమెంట్ అక్టోబర్ 31 నాటికి పూర్తి అయినందున గతంలో రెండు సార్లు కోర్కెల నోటీసులు ఇచ్చినప్పటికీ మిల్లర్స్ యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని రోషపతి అన్నారు.

తక్షణమే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మిల్లర్లని కోరారు.హుజూర్ నగర్ లో గత 25 సంవత్సరాల నుండి ఎన్నోసార్లు వామపక్ష ఉద్యమాలు చేసి అర్హులైన కార్మికులకి ఇండ్లు ఇవ్వాలని ఆందోళన చేసిన ఉద్యమంలో గత 10 సంవత్సరాలు ఫణి గిరి శ్రీ సీతారామచంద్ర స్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్లని నిర్మించారని,ఇందులో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని,అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, పార్టీలకు అతీతంగా ఇచ్చి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష్య,కార్యదర్శులు టి ఎన్ టి యు సి గుండె పోయిన వెంకన్న, కంకణాల రామయ్య,చొప్పెర కోటయ్య, డిప్ల వెంకన్న,శ్రీను,బ్రహ్మం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అవనీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఓల్ట్ ఏజ్ హెూమ్ నందు అన్నదానం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

దుర్యోధన రావు . సంవత్సరీకం సందర్భంగా అవనీ స్వచ్ఛంద సంస్థ బిట్టిల నవ్యవస్థాపకురాలు శిరీష సత్తర ఆధ్వర చేతులు మీదుగా శ్రీ రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హెూమ్ నందు అన్నదానం, బట్టలు మరియు ఫ్రూట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్యోధనలో కుమార్తెలు ప్రవీణ, ప్రసూన, ప్రత్యూష వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికీ, టిడిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు, క్రైస్తవులకు, క్రిస్మస్ శుభాకాంక్షలు ఎరిక్షన్ బాబు.



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 24.

ప్రేమ, కరుణ ద్వారా మానవళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితము అందరికీ ఆదర్శప్రాయమని ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి గూడూరి.ఎరిక్షన్ బాబు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఎర్రగొండపాలెం నియో జకవర్గ, అన్ని మండలాల, అన్ని గ్రామాలలో నీప్రజలందరికీ,క్రైస్తవులం దరికీ, టిడిపి నాయకులకు కార్యకర్తలకు అందరికీ క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు ఎరిక్సన్ బాబు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించిన కలెక్టర్



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చందంపేట మండలములోని గాగిళ్ళపురం గ్రామములో ఇందిరమ్మ ఇంటింటి సర్వేను నలగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. సర్వే పనితీరు సమస్యలను అడిగి వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టాలని ఇంటి వద్ద లేని వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అనంతరం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయములో ఆకస్మిక తనిఖీ సిబ్బందితో సమావేశమై డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న సర్వేపై సమీక్షించారు .

# దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. పద్మశాలి సంఘం పదవి కాల పరిమితి పూర్తవడంతో సమావేశాన్ని నిర్వహించి గత కమిటీ పురోగతి జమ ఖర్చులను కమిటీ ముందు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నిక జనవరి మాసంలో ఏర్పాటు చేయుటకు కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నిర్వహణ కమిటీ సభ్యులుగా వనం చంద్రమౌళి, వనం బుచ్చయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, అంకం చంద్రమౌళి, రావిరాల వీరయ్య, నాతోపాటు సమన్వయ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సమన్వయ కమిటీ సభ్యులుగా గాజులు ఆంజనేయులు ,పున్న వెంకటేశ్వర్లు ,పులిపాటి నరసింహ, వనం జగదీశ్వర్ , ఏలే యాదయ్య, గాజుల మురళి లను నియమించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు ,వనం చంద్రమౌళి, పులిజాల శ్రీనివాసులు, పున్న వెంకటేశ్వర్లు, ఏలే యాదయ్య, పులిపాటి నరసింహ ,వనం జగదీశ్వర్, రావిరాల వీరయ్య, గాజుల రాజేష్, గుర్రం విజయలక్ష్మి, చెరిపెల్లి జయలక్ష్మి ,సిరిపోతు శ్రీరాములు, ఉప్పల శ్రీనివాసులు, గాజుల మురళి,పున్న శ్రీనివాసులు, పగిడిమర్రి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం





దేవరకొండ నీలగిరి వార్త

మానవ జీవితానికి గణితం ముడిపడి ఉందని ప్రతినిత్యం గణితం తోటే తెల్లారి రాత్రవుతుందని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ కు నివాళులు అర్పించారు.గణితంలో ఆయనకున్న గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. గణితాన్ని బూచిగా చూపించవద్దని చిన్నతనం నుండే తరగతి గదినుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. గణితం సులభతరహాలో నేర్చుకునే విధానం ఉందని తెలిపారు .గణితం లో వచ్చే మార్కులు జీవితానికి తొలిమెట్టుగా పరిగణిస్తాయని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గణిత ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై వుండాలి

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై వుండాలని, ఏసు దయతో ఈ ప్రాంతం చల్లగా వుండాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో ప్రసిద్ధి చెందిన సెంటినరి బాప్టిస్ట్ బాప్టిస్ట్ చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 ఏళ్ల చరిత్ర కలిగిన సెంటినరి బాప్టిస్ట్ చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందని అన్నారు. సుదీర్ఘ కాలం నుండి చర్చినందు పాస్టర్ గా పనిచేస్తున్న ప్రభుదాస్ కు అబినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంరక్షణ , చర్చి ఆస్తుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన సెంటినరి బాప్టిస్ట్ చర్చి అభివృద్ధి కి పర్యాటక శాఖ ద్వారా నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ నివాసంలో క్రైస్తవ సోదరులకు, ముస్లిం సోదరులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, షఫి వుల్లా, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, చర్చి ప్రెసిడెంట్ జాన్సి మిత్ర రమేష్ నాయుడు,నిమ్మల వెంకన్న, ఫరూక్, సాజిద్, బైరబోయిన శ్రీనివాస్, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్, యాట ఉపేందర్, యాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

మండల పరిధిలోని బూరుగడ్డ ఆది వరహాలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో దనుర్మాస ఉత్సవాలలో భాగంగా 9వ రోజు సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, మరియు అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చన, సేవా కాలము, ఆరగింపు, స్వామివారికి, అమ్మవారికి, ఆల్వార్లకు, మంగళాశాసనము, 9వ పాశుర తాత్పర్యం దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది,

మరియు ప్రతి మంగళవారం క్షేత్రపాలుకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం. ఆకు పూజా. వడమాల ప్రసాద నివేదనలతో కార్యక్రమం వైభవంగా జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, టిపిరిశెట్టి హరీష్ కుమార్, మెరిగ కవిత, వేముల నరసింహా రావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు, ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గోపాలం, యరగాని పూర్ణ, రాగం లింగయ్య, యరగాని నరసింహారావు, మాడుగుల లింగయ్య, యరగాని గురవయ్య, మాడుగుల చిన్న మల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరస్వామి, కీర్తి నరసయ్య, గోపి. శ్రీనివాస్, రాంబాబు. వీరబాబు, ముడుంబై లక్ష్మి. అనసూర్యమ్మ. ఉషారాణి. పుష్ప. పద్మ, లక్ష్మీ, అరుణమ్మ. సక్కుబాయమ్మ. నాగమణి, ఎలమంచమ్మ. అన్నపూర్ణ, అపర్ణ, శాంత. ఆదిలక్ష్మి, భవాని. ఇంద్ర. పల్లవి. భారతి. ఎల్లమ్మ, మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జాతర నిర్వహణకు పోలీసు శాఖ ఏర్పాట్లు



## పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

త్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర యొక్క పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మంగళవారం నాడు పరిశీలించారు.జాతర యొక్క పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని అన్నారు. పెద్దగట్టు జాతర కు పోలీసు బందోబస్తు, కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపారు, జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు.

అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

# ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం

మునగాల ప్రతినిధినీలగిరివార్త: డిసెంబర్ 24



మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో, హైదరాబాదు నగరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గపరిధిలోని బాచుపల్లికి చెందిన జాస్తి రైతు సేవాకేంద్రం, నిర్వాహకులు,జాస్తి సురేష్ బాబుపుట్టినరోజు సందర్భంగా, బాచుపల్లి గ్రామానికి చెందినవాటర్ సప్లై వ్యాపారస్తులు, కరివేద చంద్రశేఖర్ రెడ్డి,సహకారంతో,ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమంనిర్వహించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందినసామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.పాల్గొని వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమంచేశారు. ఈసందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, జాస్తి సురేష్ బాబు తనపుట్టినరోజుసందర్భంగా ఇలాఆశ్రమంలో ఉన్న, వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు, అన్న వితరణ కార్యక్రమంనిర్వహించేందుకు వారి సహకారం అందించడం ఎంతో సంతోషదాయకమని. సేవ చేయాలని సంకల్పం ఉంటే.ఏ విధంగానైనాసహాయ సహకారాలు అందించవచ్చు అనడానికి ఇలాసుదూర ప్రాంతంలో ఉన్న, ఇలాఈ కార్యక్రమానికిసహకరించి ఇలా అనాధలకు వృద్ధులకు. మంచి ఆహారాన్నిఅందించడం సంతోషమని ఇలా ప్రతి ఒక్కరు సురేష్ బాబు గారిని ఆదర్శంగా తీసుకొనివారికి అండగా నిలవాలనిఅన్నారు,ఈసందర్భంగా సురేష్ బాబుకి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీసంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మహాజనసోషలిస్ట్ పార్టీమండల అధ్యక్షుడు యల్.పి. శ్రీను.ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ వేమూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు: కనకయ్యమాదిగ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 24



మునగాల:మునగాలమండల పరిధిలోని ఉన్న క్రైస్తవ, సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మునగాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,ఈసందర్భంగావారు మాట్లాడుతూ,క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ,ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు.

క్రిస్మస్ పండుగ శుభసందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని అన్నారు. శాంతి మార్గంలో పయనించేలా ఏసుక్రీస్తు ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని,ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కోరారు.

# శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం 38వ అయ్యప్ప స్వామి మండల పూజ పురస్కరించుకొని మహా పడిపూజ 18 మెట్ల పూజను అత్యంత వైభవంగా దేవాలయంలో నిర్వహించారు. మహా పడిపూజ దాత చేపూరి మధుసూదనాచారి చే వేద పండితులచే మంత్రోచ్ఛరణతో 18 మెట్ల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించి రాత్రి 18 మెట్ల దీపారాధన కాంతులతో ముస్తాబు చేసి స్వాములచే హరిహరపుత్ర అయ్యప్ప స్వామిని కొలుస్తూ భజనలు కీర్తనలు హారతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి ,గురు స్వామి నాగేశ్వరరావు చే మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారిని కొలుస్తూ పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు భక్త బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు బహుమతులు అందజేత





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి బుధవారం బహుమతులు అందజేసినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు..సుజాత, గ్రీన్ పార్క్ కాలనీ, హైదరబాద్ ప్రథమ బహుమతి, షకీలా నల్లగొండ ద్వితీయ బహుమతి,మల్లమ్మ ఫకీర్ పురం తృతీయ బహుమతి లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి ముగ్గురు మహిళా ప్రయాణికులను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన బాక్సులో వేయాలని సూచించారు. మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు ప్రభువు బోధించిన శాంతి సందేశం మానవాళి మనుగడకు మార్గనిర్దేశం

## సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ, సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-



సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని దామన్న పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని అన్నారు. శాంతి మార్గంలో పయనించేలా ఏసు క్రీస్తు ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కోరారు.

# కార్మికులకు మెరుగైన వేతనం అందించాలి

## ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్





నీలగిరి వార్త, హుజూర్ నగర్

మెరుగైన వేతన ఒప్పందాలు చేయడానికి ఫార్ బాయిల్డ్ రైస్ మిల్లర్ల యాజమాన్యాలు ముందుకు రావాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు.

మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం స్థానిక పద్మశాలి భవనంలో ఐ ఎన్ టి యు సి,బి ఆర్ ఎస్ కె వి, సి ఐ టి యు కు చెందిన సలిగంటి జానయ్య,సలవాది సైదులు, పర్వతాలు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యాలు నేటి ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని,ఈ ఎస్ ఐ,పిఎఫ్, విషయంలో నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కె వి జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్, సి ఐ టి యు జిల్లా నాయకుడు శీలం శ్రీను,ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య,చింతకాయల రాము,చిట్యాల అమర్నాథరెడ్డి,మేళ్లచెరువు ముక్కంటి,మేకపోతుల వీరబాబు,రెడ్డి వెంకన్న,ఎర్రయ్య,తిరపయ్య,కోటేశ్వరరావు, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ 'తత్కాల్ అడ్మిషన్స్'కు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



పాల్వంచ : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్/మే నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలకు సంబంధించి అడ్మిషన్స్ పొందగోరే అభ్యర్థులు తత్కాల్ ద్వారా అడ్మిషన్స్ ను డిసెంబర్ 30వ తేదీ వరకు పొందవచ్చునని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ విద్యా సంవత్సరమునకు ఇదే చివరి అవకాశమని, వార్షిక పరీక్షలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నదని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. గతంలో అడ్మిషన్స్ పొందిన వారికి ఆదివారము మరియు ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించ బడుతున్నాయని, అభ్యర్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరినారు. మరిన్ని వివరాలకు 9866806532 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసినారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినముగా వ్యవహరించాలి.

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కోటి ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త:

అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చూడాలని, పారిశుద్ధం, ప్రథమ చికిత్స కేంద్రాలు, త్రాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ముక్కోటి అధ్యయనోత్సవాలు డిసెంబర్ 31 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా జనవరి 9న తెప్పోత్సవం, జనవరి 10న ఉత్తర ద్వారా దర్శనం సందర్భంగా ముక్కోటి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఆలయ ఈవో రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శం సమత శ్రీనివాస్ కరస్పాండెంట్ క్రాంతి విద్యాలయం



భద్రాచలం నీలగిరి వార్త :

క్రాంతి విద్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యేసుప్రభు చూపిన ప్రేమ, దయ, కరుణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవచింతనతో ఇతరులకు చేయూతనివ్వడమే ఏసుక్రీస్తు బోధనల పరమార్థం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంటా క్లాస్, దేవదూతల వంటి వివిధ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఐ.హేమ శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 26న భారీ ప్రదర్శన ఆవిర్భావసభ ఏడాది పొడవున సంబురాలు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో 24 డిసెంబర్:

భారత కమ్యూనిస్టుపార్టీ వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంలో పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్రకవాత్ నిర్వహించనున్నామని భక్తరామదాసు కళాక్షేత్రం ఆవిర్భా సభ నిర్వహిస్తామని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావుతెలిపారు. తొలుత ఇందిరానగర్లో ఏర్పాటు చేసిన పైలాను వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మపాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ స్వాతంత్రానికి పూర్వమే అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని స్వాతంత్ర సంగ్రామంలోను ఆ తరువాత జరిగిన అనేక పోరాటాల్లోను సి.పి.ఐ అత్యంత కీలక భూమిక పోషించిందని హేమంతరావు తెలిపారు. హక్కుల సాధన, త్యాగాలు కమ్యూనిస్టుపార్టీ సొంతమని త్యాగాలు, రక్తతర్పణంతోనే కమ్యూనిస్టుపార్టీ 99 ఏళ్ళప్రస్తానం కొనసాగిందన్నారు. కాన్పూర్, పెషావర్, విశాద సహా అనేక కుట్రకేసులను ఎదుర్కొన్నదని మహత్తర తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువార్ణాంక్షలిఖితమని




హేమంతరావు తెలిపారు. ప్రజలకోసం కమ్యూనిస్టులు చేసి పోరాటాల ఫలితంగా భూసంస్కరణలు అమలు అయ్యాయని బ్యాంకుల జాతీయ కరణ జరిగిందని ఇటీవల కాలంలో జాతీయ ఉపాధిహామీపథకం, సమాచార హక్కుచట్టం, 8 గంటల పనివిధానం అనేక హక్కులు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడిన కారణంగా బలహీన పడ్డాయని దీంతో పాలకులు హక్కులను అరించి వేస్తున్నారని ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని హేమంతరావు తెలిపారు. భారత రాజ్యాంగ రచన పై కమ్యూనిస్టుల ప్రభావం ఉందని అందుకే సమాన హక్కులు, సంక్షేమపథకాలు రాజ్యాంగంలో పొందుపర్చపడ్డాయన్నారు. ఇప్పుడు బీజేపీ రాజ్యాంగ విలువలపై దాడీ చేస్తున్నదని మౌళిక సూత్రాలను మార్చేందుకు ప్రయత్నిస్తు హిందుత్వ ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను కక్ష సాధింపుకు స్వార్థం కోసం వాడుకుంటున్నదని హేమంతరావు తెలిపారు. అంబేద్కర్పై అమిత్అవాఖ్యలు ఉ ద్దేశపూర్వకంగానే చేశారని అణగారిన వర్గాల ప్రయోజనం దెబ్బతీసే కుట్ర షా మాటల వెనుక దాగి ఉన్నదన్నారు. ఒకే చట్టం ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో నియంతృత్వానికి బీజేపీ బాటలు వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హామీల అమలులో చిత్తశుద్ధి కొరవడిందని అందుకే ప్రజల్లో అసంతృప్తి మొదలైందన్నారు. అందుకే రైతు రుణమాఫీలో స్పష్టలేదని ఖమ్మం జిల్లాలో 50 శాతం మందికి కూడా రుణ మాఫీ వర్తింప లేదన్నారు. 4వ విడుతగా విడుదల చేసి రూ.3500 కోట్లు రైతుల ఖాతాలో జమకాలేదన్నారు.

రైతు బరోసాను ఒకేసారి రూ.15000లు ఇవ్వాలని కౌలు రైతులకు ఇవ్వాలని కోరిన హేమంతరావు, నిరుపేదలకిచ్చే రూ.12000లకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళు అర్హులకు ఇవ్వాలని, రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలన్నారు. పుష్పా-2 విడుదల, సంధ్యాథియేటర్ ఘటనకు సంబంధించి రాజకీయాలకు తగవని చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని దీనితో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం సరికాదన్నారుర. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్లు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరప్ చేయాలి: బి.యస్.పి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 24

పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహేన్ కుమారి మాయావతి పిలుపుమేరకు సోమవారం అంబేద్కర్ సెంటర్ నందు బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ నిరసన ప్రదర్శన జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహూ పాల్గొన్నారు . అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ప్రకారం జీవిస్తూ సాక్షాత్తు పార్లమెంటు నిండు సభలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడిన మాటలు చాలా బాధాకరమన్నారు . ఒక మంత్రిగా ఉండి బాధ్యతగా వ్యవహరించాల్సినటువంటి వ్యక్తి ఇటువంటి సంఘటనలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు . భారత ప్రధాని మోడీ తక్షణమే స్పందించి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు . అదేవిధంగా దేశ ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు . కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే భారతదేశ సమాజానికి



క్షమాపణ చెప్పాలని కోరారు . నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ని కలిసి మెమోరాండం సమర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య , అయితగాని శ్రీనివాస్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు , జిల్లా కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్ , బి.ఉపేందర్ , దారెల్లి రమేష్ , జిల్లా నాయకులు మట్టె నాగేశ్వరరావు , గంధం వంశీ , ఆఫ్జల్ , రావూరి రమేష్ , కొమ్ము పూలే , పి రాజశేఖర్ , కిషోర్ , గోపి , ఊటుకూరి నాగేశ్వరావు , శ్రీకాంత్ , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

### 27,28 లలో జరిగే టోకెన్ సమ్మె నోటీసు ని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేసిన సిఐటియు....

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఎంతోకాలంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఉద్యమానికి సిద్ధం కావాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటి భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న టోకెన్ సమ్మె నోటీసుని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి అందించారు. ఈ సందర్భంగా ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు స్పందించలేదని ఆరోపించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో లో కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరిచారని ద్వియపట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 17 వ తేదీన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా



చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించగా, ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి,వెంటనే అనుమతిని రద్దు చేసారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు లు చేశారని,గృహ నిర్బంధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులు ఐక్యంగా ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదిరించి వేలాది మంది కార్మికులతో చలో హైద్రాబాద్ కార్యక్రమం విజయవంతం చేశామని గుర్తు చేశారు. ఇన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె కు రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ పిలుపునిచ్చారని అన్నారు.టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకి దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు టోకెన్ సమ్మె నోటీసు ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేశారు.

ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సారెడ్డి,ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి,చెన్నకేశవలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

### రఘునాధపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోడిసెంబర్ 24:

గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం మంత్రి, రఘునాధపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు.

కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు.ఈ కార్యక్రమంలోహౌజెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోద రీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

# క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీయమని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళిని సత్య మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.

# స్మగ్లర్ల చేతిలో అలుగు.....!



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఆదివారం సాయంత్రం దుమ్ముగూడెం మండలం చిన్న నల్లబల్లిలో స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.ఒక స్మగ్లర్ పట్టు పడగా మిగతావారు పరారైనట్లు సమాచారం.స్మగ్లర్ల చేతిలో గాయపడిన అలుగు మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం వెటర్నరీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం..

# బూర్గంపాడు నుంచి భద్రాచలంకు అక్రమ మట్టి రవాణా

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త




ప్రతి రోజూ అర్ధ రాత్రి నుంచి తెల్లవారు జాము వరకు మట్టి రవాణా.

బూర్గంపాడు మండలంలోని సీతా రామ ప్రాజెక్టు వద్ద వున్న ప్రభుత్వ మట్టిని దొంగతనం గా భద్రాచలం తరలించి అమ్ముతున్నారు. భద్రాచలంలోని కూనవరం రోడ్, చర్ల రోడ్ లలో ఉన్న మట్టి, ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద డంపింగ్ చేస్తున్నారు. అక్కడ నుంచి బ్రోకర్లు ట్రాక్టర్ల ద్వారా అధిక ధరలకు అమ్ముతున్నారు.